# కీర్తన 39

ప్రధాన గాయకుడైన యెదూతూనునకు. దావీదు కీర్తన.

– నా నాలుకతో పాపము చేయకుండునట్లు నా మార్గములను జాగ్రత్తగా చూచుకొందును
భక్తిహీనులు నా యెదుట నున్నప్పుడు నా నోటికి చిక్కము ఉంచుకొందు ననుకొంటిని.
2 నేను ఏమియు మాటలాడక మౌనినైతిని. క్షేమమును గూర్చియైనను పలుకక నేను మౌనముగా నుంటిని.
అయినను నా విచారము అధికమాయెను.
3 నా గుండె నాలో మండుచుండెను. నేను ధ్యానించుచుండగా మంట పుట్టెను. అప్పుడు నేను ఈ మాట
నోరార పలికితిని
4 –యెహోవా, నా అంతము ఎట్లుండునది, నా దినముల ప్రమాణము ఎంతైనది నాకు తెలుపుము.
నా ఆయువు ఎంత అల్పమైనదో నేను తెలిసికొన గోరుచున్నాను.
5 నా దినముల పరిమాణము నీవు బెత్తెడంతగా చేసియున్నావు. నీ సన్నిధిని నా ఆయుష్కాలము
లేనట్టేయున్నది.ఎంత స్థిరుడైనను ప్రతివాడును కేవలము వట్టి ఊపిరివలె ఉన్నాడు. (సెలా.)
6 మనుష్యులు వట్టి నీడవంటివారై తిరుగులాడుదురు. వారు తొందరపడుట గాలికే గదా
వారు ధనము కూర్చుకొందురు గాని, అది ఎవనికి చేజిక్కునో వారికి తెలియదు.
7 ప్రభువా, నేను దేనికొరకు కనిపెట్టుకొందును? నిన్నే నేను నమ్ముకొనియున్నాను.
8 నా అతిక్రమములన్నిటినుండి నన్ను విడిపింపుము. నీచులకు నన్ను నిందాస్పదముగా చేయకుము.
9 దాని చేసినది నీవే గనుక నోరు తెరవక నేను మౌనినైతిని.
10 నీవు పంపిన తెగులు నా మీదనుండి తొలగింపుము? నీ చేతి దెబ్బవలన నేను క్షీణించుచున్నాను.
11 దోషములనుబట్టి నీవు మనుష్యులను గద్దింపులతో శిక్షించునప్పుడు, చిమ్మట కొట్టిన వస్త్రమువలె నీవు వారి
అందము చెడగొట్టెదవు. నరులందరు వట్టి ఊపిరివంటివారు. (సెలా.)
12 యెహోవా, నా ప్రార్థన ఆలకింపుము నా మొఱ్ఱకు చెవియొగ్గుము. నా కన్నీళ్లు చూచి మౌనముగా
నుండకుము. నీ దృష్టికి నేను అతిథివంటివాడను. నా పితరులందరివలె నేను పరవాసినైయున్నాను
13 నేను వెళ్లిపోయి లేకపోకమునుపు, నేను తెప్పరిల్లునట్లు నన్ను కోపముతో చూడకుము.

# Psalms 39

To the chief Musician, even to Jeduthun, A Psalm of David.

1 I said, I will take heed to my ways, that I sin not with my tongue: I will keep my mouth with a bridle, while the wicked is before me.

2 I was dumb with silence, I held my peace, even from good; and my sorrow was stirred.

3 My heart was hot within me, while I was musing the fire burned: then spake I with my tongue,

4 LORD, make me to know mine end, and the measure of my days, what it is; that I may know how frail I am.

5 Behold, thou hast made my days as an handbreadth; and mine age is as nothing before thee: verily every man at his best state is altogether vanity. Selah.

6 Surely every man walketh in a vain shew: surely they are disquieted in vain: he heapeth up riches, and knoweth not who shall gather them.

7 And now, Lord, what wait I for? my hope is in thee.

8 Deliver me from all my transgressions: make me not the reproach of the foolish.

9 I was dumb, I opened not my mouth; because thou didst it.

10 Remove thy stroke away from me: I am consumed by the blow of thine hand.

11 When thou with rebukes dost correct man for iniquity, thou makest his beauty to consume away like a moth: surely every man is vanity. Selah.

12 Hear my prayer, O LORD, and give ear unto my cry; hold not thy peace at my tears: for I am a stranger with thee, and a sojourner, as all my fathers were.

13 O spare me, that I may recover strength, before I go hence, and be no more.